సోమవారం 22-4-2024

# ముందడుగు

దినపత్రిక

సంపుటి: 1, సంచిక: 313, పేజీలు: 4 | ₹6

EPAPER.MUNDADUGU.COM

SIMULTANEOUSLY PUBLISHED FROM HYDERABAD | KARIMNAGAR | WARANGAL | JAGITYAL | KHAMMAM | NALGONDA | MAHABOOBNAGAR | NIZAMABAD

మీ ప్రాంతంలో జరిగే ఏలాంటి సమస్య ఐనా ముందడుగు దృష్టికి తీసుకురండి.. సమస్య పరిష్కారానికి ప్రయత్నం చేద్దాం. మీ ప్రాంతంలో మీరు ముందడుగు పౌర పాత్రికేయుడిగా పనిచెయొచ్చు.. మీ సమస్యలపై స్పందించండి..

Mundadugu whatsapp:
9491114616
email: mundadugu111@gmail.com




## తన భర్తను అంతమొందించేందుకు బిజెపి కుట్ర

■ కేజ్రీవాల్ ఆహారాన్ని పర్యవేక్షించడం సిగ్గుచేటు

■ బీజేపీపై సునీతా కేజ్రీవాల్ విమర్శలు

**ముందడుగు ఢిల్లీ:**

తన భర్తను తీహార్ జైలులో అంతమొందించేందుకు కాషాయ పాలకులు కుట్ర పన్నారని ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ భార్య సునీతా కేజ్రీవాల్ బీజేపీపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. ఆప్ చీఫ్ తీసుకునే భోజనాన్ని అధికారులు క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారని అన్నారు. కేజ్రీవాల్ తీసుకునే ఆహారాన్ని పసిగట్టేందుకు కెమెరాలను ఏర్పాటు చేశారని ఢిల్లీ సీఎం కదలికలను అధికారులు పసిగడుతున్నారని ఆమె ఆరోపించారు. కేజ్రీవాల్ తీసుకునే ఆహారాన్ని పర్యవేక్షిస్తున్నారని, ఇది సిగ్గుచేటని ఆమె వ్యాఖ్యానించారు. మధుమేహంతో బాధపడుతూ 12 ఏండ్ల నుంచి రోజూ ఇన్సులిన్ తీసుకుంటున్న కేజ్రీవాల్‌కు జైల్‌లో ఇన్సులిన్‌ను నిరాకరిస్తున్నారని ఆరోపించారు. ఢిల్లీ సీఎంను చంపేయాలని వారు కోరుకుంటున్నారని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. రాంచీలో జరిగిన విపక్ష ఇండియా కూటమి మెగా ర్యాలీని ఉద్దేశించి సునీతా కేజ్రీవాల్ మాట్లాడారు.



## రైలు ప్రయాణం శిక్షగా మారింది

- రైల్వేలను నిర్వీర్యం చేసిన మోడీ ప్రభుత్వం
- సాధారణ ప్రయాణీకులకు రైల్లో ఎన్నో ఇబ్బందులు
- కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ విమర్శలు

**ముందడుగు జాతీయం:**

దేశంలో రైల్వేలను నరేంద్ర మోడీ ప్రభుత్వం నిర్వీర్యం చేస్తోందని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ విమర్శలు గుప్పించారు. కేంద్రంలో బీజేపీ నేతృత్వంలోని ప్రభుత్వ హయాంలో రైలు ప్రయాణం శిక్షగా మారిందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రయాణీకులు తమ రైలు ప్రయాణంలో అసౌకర్యానికి గురైన వీడియో క్లిప్‌ను రాహుల్ సోషల్ మీడియా వేదిక ఎక్స్‌లో షేర్ చేశారు. మిగతా 2లో



## అన్ని స్థానాల్లో పోటీ చేసే సత్తా లేదు

■ అస్థిరతకు మారుపేరు కాంగ్రెస్ పార్టీ

■ రిమోట్ కంట్రోల్‌తో నడిచేది కాంగ్రెస్ ప్రభుత్వం

■ రాజస్థాన్‌లోని జలోర్‌లో సభలో మోడీ

**ముందడుగు రాజస్థాన్:**

దేశంలో కాంగ్రెస్ పార్టీ పరిస్థితి రోజురోజుకు దిగజారుతోందని, గతంలో 400 స్థానాల్లో గెలిచిన ఆ పార్టీకి ప్రస్తుతం 300 స్థానాల్లో పోటీ చేసే సత్తా కూడా లేదని ప్రధాని నరేంద్ర మోడీ అన్నారు. కాంగ్రెస్ పార్టీ అస్థిరతకు మారుపేరని వ్యాఖ్యానించారు. రాజస్థాన్‌లోని జలోర్‌లో ఆదివారం జరిగిన ప్రచార ర్యాలీని ఉద్దేశించి ప్రధాని మాట్లాడుతూ కాంగ్రెస్ చేసిన పాపాలకు దేశ ప్రజలు ఆ పార్టీని శిక్షిస్తున్నారని అన్నారు. మీరు ప్రతిసారీ బీజేపీకి ఆశీస్సులు ఇచ్చిన మాదిరిగా ఈ ఎన్నికల్లోని కాషాయ పార్టీకి అండగా నిలవాలని కోరారు. తొలి దశ




పోలింగ్‌లో రాజస్థాన్‌లోని పలు నియోజకవర్గాలు కాంగ్రెస్‌కు గుణపాఠం నేర్పాయని చెప్పారు. కేంద్రంలో కాంగ్రెస్ స్థిరమైన ప్రభుత్వాన్ని మిగతా 2లో

## వరకట్న నియంత్రణకు యూపీ ప్రభుత్వం చర్యలు

### వరకట్నం తీసుకోలేదని ఉద్యోగి అఫిడవిట్ ఇవ్వాలి

**ముందడుగు ఉత్తరప్రదేశ్:**

ప్రభుత్వ స్థాయి నుంచే వరకట్నం నియంత్రణకు ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ప్రభుత్వ సర్వీసుల్లో పని చేసే అధికారులు, ఉద్యోగులు ఇకపై వివాహాలు చేసుకునే సమయంలో వరకట్నం తీసుకోలేరు. తమ వివాహ సమయంలో ఎలాంటి వరకట్నం తీసుకోలేదని నియామక అధికారికి అఫిడవిట్ సమర్పించాల్సి ఉంటుంది. వివాహం జరిగిన తేదీ, మిగతా 2లో



# ఈసీ ఆదేశాలను పాటించేది లేదు

**ఆ పదాలను తొలగించడం అవమానకరం • చీఫ్ ఉద్ధవ్ ఠాక్రే వెల్లడి**

**ముందడుగు మహారాష్ట్ర:**

ఈసీ ఆదేశాలకు తాము కట్టుబడి ఉండబోమని, పార్టీ గీతం నుంచి ఆ పదాలను తొలగించడం మహారాష్ట్రకు అవమానకరమని ఉద్ధవ్ ఠాక్రే వెల్లడించారు. మహారాష్ట్రలో శివసేన (యూబీటీ)కు చెందిన కొత్త ప్రచార గీతం వివాదంలో పడింది. అందులోని జైభవానీ, హిందూ అనే పదాలను తొలగించాలని సూచిస్తూ కేంద్ర ఎన్నికల సంఘం తమకు నోటీసులు పంపిందని పార్టీ చీఫ్ ఉద్ధవ్ ఠాక్రే వెల్లడించారు. తుల్జా భవానీ ఆశీస్సులతో ఛత్రపతి శివాజీ మహారాజ్ హిందవీ స్వరాజ్‌ను స్థాపించారు. మతం, భవానీ మాత పేర్ల మీద మేం ఓట్లు అడగటం లేదు. ఈ పదాలను తొలగించమనడం అవమానకరం. దీన్ని మేం సహించం'' అని ఉద్ధవ్ పేర్కొన్నారు. ''ఒకవేళ మా మీద చర్యలు తీసుకోవాలనుకుంటే.. కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల సమయంలో ప్రధాని మోడీ 'బజరంగ్ బలీ' ప్రస్తావన తెచ్చినప్పుడు ఏం చేసిందో ఈసీ చెప్పాలి. అయోధ్య ఉచిత దర్శనం పేరిట అమిత్ షా ఓట్లడిగారు'' అని తెలిపారు. ప్రస్తుతం మతం పేరిట ఓట్లడుగుతున్నారని.. ఈ విషయంలో నిబంధనలు ఏమైనా మారాయా? అని 'ఈసీ'ని ఉద్ధవ్ ప్రశ్నించారు.



# రైలు ప్రయాణం శిక్షగా మారింది

**మొదటిపేజీ తరువాయి**

విలాసవంతమైన రైళ్లను ప్రోత్సహించేందుకు మోడీ ప్రభుత్వం సామాన్యులు ప్రయాణించే రైళ్లలోని జనరల్ కోచ్‌ల సంఖ్యను తగ్గించడంతో సాధారణ ప్రయాణీకులు తీవ్ర అసౌకర్యానికి గురవుతున్నారని రాహుల్ గాంధీ ఈ పోస్ట్‌లో రాసుకొచ్చారు. టికెట్లు కన్‌ఫాం అయిన ప్రయాణీకులు కూడా ఇబ్బందులు పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. సామాన్య ప్రయాణీకులు రైలు ఫ్లోర్‌పై కూర్చోవడంతో పాటు టాయ్‌లెట్స్‌లో బలవంతంగా ప్రయాణించాల్సి వస్తోందని అన్నారు. టికెట్స్ కన్‌ఫాం అయిన ప్రయాణీకులు సైతం తమ సీట్లలో కూర్చోలేకపోతున్నారని అన్నారు. రైల్వేలను బలహీనపరిచి దాన్ని తన స్నేహితులకు విక్రయించాలని బీజేపీ కోరుకుంటోందని దుయ్యబట్టారు. సామాన్య ప్రయాణీకులను కాపాడాలంటే రైల్వేలను దోచుకుంటున్న మోడీ ప్రభుత్వాన్ని సాగనంపాలని రాహుల్ గాంధీ ప్రజలను కోరారు.

# ఐఏఎస్ జీతం, సీఏ జీతం సేమ్ ఉంటుంది

- ఐఏఎస్ ఉద్యోగానికి ఎందుకంత తాపత్రయం
- సోషల్ మీడియాలో పెట్టిన సీఏ పోస్టు




**ముందడుగు జాతీయం:**

ఓ చార్టెడ్ అకౌంటెంట్ (సీఏ) సోషల్ మీడియాలో పెట్టిన పోస్టు వైరల్‌గా మారింది. జీతం తక్కువని తెలిసినా యువత ఐఏఎస్ అవ్వాలని ఎందుకనుకొంటారో అర్థం కాదు అని చిరాగ్ చౌహాన్ అనే సీఏ సామాజిక మాధ్యమంలో పెట్టిన పోస్టుపై నెటిజన్లు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పోస్టులో ఆయన.. సీఏలు, ఐఏఎస్ అధికారులు పొందే జీతాలను పోల్చారు. ఐఏఎస్ అధికారుల సగటు జీతం సీఏ ఉద్యోగులకు వచ్చే ఆరంభ వేతనంతో సమానం అని పేర్కొన్నారు. అయినా ప్రజలు ఐఏఎస్ కావాలని ఎందుకనుకుంటారు అని క్యాప్షన్ ఇచ్చారు. దీనిపై ఓ నెటిజన్ స్పందిస్తూ ''ఐఏఎస్ అయ్యేది డబ్బు కోసం కాదు. ఆ స్థానానికి ఉన్న అధికారం, గౌరవం, ప్రజలకు సేవ చేయాలనే ఆశయం కోసం'' అని తెలిపారు. ''దేశంలో సివిల్స్‌లో అర్హత సాధించే వారి సంఖ్య.. సీఏ పరీక్ష పాసయ్యేవారికంటే తక్కువ. ఎవరికి ఎందులో ఆసక్తి ఉంటే ఆ వృత్తిలో కొనసాగాలనుకుంటారు. జీతంతో దీనికి సంబంధం లేదు'' అని మరో నెటిజన్ స్పందించారు. మరో యూజర్ స్పందిస్తూ ''మీరు ఉద్యోగంలో చేరగానే మేనేజర్ హోదా.. ప్రత్యేక ఆఫీసు, ఉచితంగా బంగ్లా, పెట్రోల్, డ్రైవర్, సేవకుడు ఇవన్నీ ఇచ్చారా?.. ఐఏఎస్‌లకు ఈ సౌకర్యాలన్నీ ఉంటాయి'' అని రాసుకొచ్చారు.




# ప్రతిరోజూ 100 కిలోమీటర్లు స్కూటీపై ప్రచారం

**స్వతంత్ర అభ్యర్థిగా ట్రాన్స్‌జెండర్ అభ్యర్థి పోటీ**

**ముందడుగు మధ్యప్రదేశ్:**

మధ్యప్రదేశ్‌లోని దామో సీటుపై రాజకీయ పోటీని ఆసక్తికరంగా మార్చింది. స్వతంత్ర అభ్యర్థిగా దుర్గా ఆంటీ నామినేషన్ దాఖలు చేశారు. ఎలాంటి హంగు ఆర్భాటం లేకుండా స్కూటర్‌పై దుర్గా ఆంటీ ప్రచారం చేస్తోంది. ఆమె దామోహ్ లోక్‌సభ నియోజకవర్గంలో ప్రతిరోజూ 100 కిలోమీటర్లు ప్రయాణిస్తుంది. రాత్రి కాగానే, దుర్గా ఆంటీ అక్కడే విశ్రాంతి తీసుకుంటుంది. మధ్యప్రదేశ్‌లోని 29 లోక్‌సభ స్థానాల్లో, కేవలం దామోహ్ స్థానంలో మాత్రమే ట్రాన్స్‌జెండర్ అభ్యర్థి పోటీలో ఉన్నారు. కట్ని నివాసి దుర్గా ఆంటీ దామోహ్ నుండి తన అదృష్టాన్ని పరీక్షించుకుంటోంది. నామినేషన్‌లో దుర్గా ఆంటీ ఇచ్చిన సమాచారం ప్రకారం ఆమె వయస్సు 36 ఏళ్లు. ఇండియా పీపుల్స్ అధికార పార్టీ నుంచి ఆమె నామినేషన్ దాఖలు చేశారు.

# అన్నిస్థానాల్లో పోటీ చేసే సత్తా లేదు

**మొదటిపేజీ తరువాయి**

అందించలేదని రాజస్థాన్ ప్రజలకు తెలుసునని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రిమోట్ కంట్రోల్‌తో నడిచేదని, 2014కు ముందున్న పరిస్థితులు తిరిగి రావాలని దేశం కోరుకోవడం లేదని ప్రధాని మోడీ పేర్కొన్నారు. కాంగ్రెస్ మాజీ చీఫ్ పార్లమెంట్‌లో అడుగుపెట్టేందుకు రాజ్యసభ మార్గాన్ని ఎంచుకున్నారని సోనియా గాంధీ పేరు ప్రస్తావించకుండా ప్రధాని వ్యాఖ్యానించారు. ఎన్నికల్లో విజయం సాధించలేమని తెలుసుకున్న నేతలు రేసు నుంచి తప్పుకుని రాజస్థాన్ నుంచి రాజ్యసభకు వెళుతున్నారని ఎద్దేవా చేశారు.

# వరకట్న నియంత్రణకు యూపీ ప్రభుత్వం చర్యలు

**మొదటిపేజీ తరువాయి**

సమయ తదితర వివరాలను పేర్కొంటూ అఫిడవిట్ సమర్పించాల్సిందే. ఉపాధ్యాయ సంఘాలు అఫిడవిట్ ఇవ్వడాన్ని స్వాగతించాయి. తాము కట్నం తీసుకోబోమని విద్యార్థులతో పాటు ఇతరులను సైతం చైతన్యపరుస్తామని సంఘాలు పేర్కొంటున్నాయి. ఉత్తరప్రదేశ్ వరకట్న నిషేధ నియమాలు 2004 కఠినంగా అమలు చేసేందుకు నిర్ణయించింది. ఈ క్రమంలో ప్రభుత్వ ఉద్యోగుల నుంచి అఫిడవిట్ తీసుకోవాలని మహిళా సంక్షేమశాఖ డైరెక్టర్ సందీప్ కౌర్ అన్నిశాఖ అధిపతులకు సూచనలు చేశారు. ఇందు కోసం నిర్ణీత ఫార్మాట్‌లో అఫిడవిట్‌ను నింపాల్సి ఉంటుంది. అందులో పెళ్లి సమయంలో, ఆ తర్వాత కట్నం తీసుకోలేదని పేర్కొనాల్సి ఉంటుంది.

# కోతికి దహన సంస్కారాలు

**మానవత్వంతో స్పందించిన సుంకరి ప్రశాంత్**



**ముందడుగు వరంగల్:**

వరంగల్ జిల్లా అరెపల్లీ లో వడ్ల వజ్రమ్మ ఇంటి ముందు ఆదివారం ఉదయం మండే ఎండలకు తటుకోలేక వానరుడు (కోతి) మరణించింది. దానిని చూసేందుకు గ్రామస్తులు అనేక మంది సినిమా చూసినట్లు చూసారు కానీ ఒక్కరు కూడా కోతి దహన సంస్కారాలు చేసేందుకు ముందుకు రాలేదు. కోతి మరణించిన విషయాన్ని గ్రామస్తులు ఫోన్ ద్వారా సుంకరి ప్రశాంత్ కు తెలియచేశారు. గ్రామానికి దూరంగా ప్రశాంత్ వెంటనే వచ్చి సహచరుల సహాయంతో దహన సంస్కారాలు నిర్వహించారు. నేను గొప్ప అని చెప్పడం కాదు కాని మానవత్వాన్ని మంట కలపకండి మూగజీవాలను ఆదరించండి అని కోరారు.

ముందడుగు
సోమవారం
22-4-2024
హైదరాబాద్



# ఆరు నెలల గర్భవతిని దారుణంగా చంపిన భర్త

## మంచానికి కట్టి దారుణంగా కాల్చి చంపేశాడు

**ముందడుగు క్రైం:**

ఆరు నెలల గర్భవతి ఐనా భార్యను మంచానికికట్టేసి అత్యంతదారుణంగా భర్త కాల్చి చంపేశాడు.ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఈ సంఘటన పంజాబ్‌లోని అమృత్‌సర్‌లో చోటుచేసుకున్నది. అమృత్‌సర్‌కు సమీపంలోని బుల్లెనంగల్‌కు చెందిన పింకీ, సుఖ్‌దేవ్ భార్యాభర్తలు.పింకి ఆరు నెలల గర్భవతి. దంపతుల ఇద్దరి మధ్య తరచూ గొడవలు జరుగుతుండేవి. శుక్రవారం రాత్రి కూడా వాదులాట జరిగింది. ఇద్దరు ఒకరినొకరు మాటలు అనుకోవడంతో.. కోపోద్రిక్తుడైన సుఖ్‌దేవ్ గర్భవతి అనికూడా చూడకుండా పింకీని మంచానికి కట్టేశాడు. ఆవేశంలో ఆమెకు నిప్పంచడంతో సజీవదహణమయింది అనంతరం సుఖ్‌దేవ్ అక్కడి నుంచి పరారయ్యాడు. సమాచారం అందుకున్న పోలీసులు.. కేసు నమోదుచేసి దర్యాప్తు ప్రారంభించారు. శనివారం రాత్రి నిందితుడని అరెస్టు చేసినట్లు అధికారులు వెల్లడించారు. ఇదే విషయమై జాతీయ మహిళా కమిషన్ స్పందించింది. కేసుకు సంబంధించిన పూర్తి వివరాలు ఇవ్వాలని పంజాబ్ డీజీపీని కోరింది. మూడు రోజుల్లోగా నిందితుడిని పట్టుకోవాలని, శిక్ష పడేలా చేయాలని స్పష్టంచేసింది.

# వార్తలు చదువుతూ సొమ్మసిల్లిన యాంకర్

## దూరదర్శన్ కోల్‌కతా బ్రాంచిలో ఘటన

**ముందడుగు బెంగుళూర్:**

దూరదర్శన్ ఛానెల్‌కు చెందిన మహిళా యాంకర్ ఎండ వేడికి తాళలేక సొమ్మసిల్లి పడిపోయింది. వార్తలు చదువుతూనే కుర్చీలో వెనక్కి వాలిపోయింది. దూరదర్శన్ కోల్‌కతా బ్రాంచిలో ఈ ఘటన చోటుచేసుకుంది. దూరదర్శన్ కోల్‌కతా బ్రాంచిలో లోపముద్ర అనే యాంకర్ వాతావరణ వార్తలు చదువుతోంది. వార్తలు చదువుతూనే ఆమె కళ్లు మూసుకుంటూ కుర్చీలో వెనక్కి వాలిపోయింది. ఇది గమనించిన స్టూడియో సిబ్బంది వెంటనే ఆమె ముఖంపై నీళ్లు చల్లి సపర్యలు చేశారు. దాంతో ఆమె కళ్లు తెరిచింది. ఎండలు బాగా మండిపోతున్నాయని, స్టూడియోలో కూలింగ్ సిస్టమ్ ఉన్నప్పటికీ వేడిగా ఉందని




యాంకర్ లోపముద్ర చెప్పారు. ఒక్కసారిగా తనకు కళ్లుమూత పడ్డాయని, కళ్లు మసకబారుతూ టెలి ప్రాంప్టర్ కనిపించకుండా పోయిందని తెలిపారు. డీ హైడ్రేషన్ కారణంగా బీపీ లెవల్స్ పడిపోవడమే అందుకు కారణమై ఉంటుందని ఆమె పేర్కొన్నారు. తన 21 ఏళ్ల కెరీర్‌లో 15 నిమిషాలు, 30 నిమిషాల నిడివి గల బులెటిన్‌లు ఎన్నో చదవానని, ఎప్పుడూ ఇలా జరగలేదని అన్నారు. బులెటిన్ మధ్యలో ఏనాడు నేను నీళ్లు తాగలేదని, స్టూడియోలో వార్తలు చదివేటప్పుడు పక్కన నీళ్ల బాటిల్ పెట్టుకునే అలవాటు కూడా నాకు లేదని ఆమె చెప్పారు. విపరీతమైన ఎండలు కారణంగానే సొమ్మసిల్లి పడిపోయానని తెలిపారు.

# బాలుడిని చంపి ఉరివేసుకున్న రౌడీ షీటర్

## సంగారెడ్డి జిల్లా జోగిపేటలో దారుణం



**ముందడుగు సంగారెడ్డి:**

ఒక బాలుడిని చంపిన రౌడీషీటర్ సెల్‌టవర్‌పైనే ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్న దారుణ సంఘటన సంగారెడ్డి జిల్లా అందోల్ మండలం జోగిపేటలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. జోగిపేట పట్టణంలో ఓ దుకాణంలో నాగరాజు కేబుల్ వైర్లు చోరీ చేశాడు. దొంగతనం విషయం చెప్పాడని శేఖర్ (13) అనే బాలుడిపై కక్ష పెంచుకున్నాడు. శనివారం రాత్రి మాట్లాడాలని చెప్పి బాలుడిని తీసుకెళ్లి చంపేశాడు. మృతదేహం కనిపించకుండా బావిలో పడేశారు. డబ్బులు అడిగితే ఇవ్వలేదని నిన్న రాత్రి ఓ వ్యాపారిపై కత్తితో దాడి చేశాడు. దీంతో రౌడీషీటర్ నాగరాజును అరెస్టు చేసేందుకు ఆదివారం ఉదయం పోలీసులు గ్రామానికి వెళ్లగా.. భయపడి సెల్‌టవర్ ఎక్కాడు. చోరీ విషయంలో తన పేరు చెప్పినందుకు బాలుడిని చంపేసి బావిలో పడేసినట్టు చెప్పాడు. పోలీసులు బావిలో నుంచి బాలుడి మృత దేహాన్ని బయటకు తీశారు. బాలుడి బంధువులు పెద్ద ఎత్తున సెల్‌టవర్ వద్దకు చేరుకోవడంతో దాడి చేస్తారేమోనని భయపడి సెల్ టవర్ వైర్లతో అక్కడే ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. నాగరాజుపై గతంలో చాలా కేసులు ఉన్నాయి. వ్యాపారులు, దుకాణదారులపై దాడులకు పాల్పడుతూ డబ్బులు తీసుకునేవాడని స్థానికులు చెబుతున్నారు.

# ఒక్కో ఉద్యోగికి దాదాపు 41 లక్షల బోనస్

## ఆనందంతో కన్నీళ్లు పెట్టుకున్న ఉద్యోగులు

**ముందడుగు జాతీయం:**

ప్రైవేట్ కంపెనీ ఏదైనా లాభాల్లో నడుస్తున్నప్పుడు అందుకు సహాయ పడిన ఉద్యోగులకు ఎంతో కొంత బోనస్ రూపంలో అందజేస్తారు. అయితే ఓ కంపెనీ తన ఉద్యోగులందరికీ భారీగా బోనస్ ప్రకటించి వార్తల్లో నిలిచింది. తమ కంపెనీలో పనిచేసే మొత్తం 198మంది ఉద్యోగులకు రూ.83 కోట్లు బోనస్ గా ఇచ్చింది. అంటే ఒక్కో ఉద్యోగికి దాదాపు 41 లక్షల రూపాయలు బోనస్ గా వచ్చాయి. ఏదో కొద్ది మొత్తంలో బోనస్ వస్తుందనుకున్న ఉద్యోగులకు...ఊహించని రీతిలో



పెద్ద ఎత్తున డబ్బులు రావడంతో వారి ఆనందానికి అవధులు లేదు. ఆనందంతో కన్నీళ్లు పెట్టుకున్నారు ఉద్యోగులు. ఉద్యోగులకు ఇంత భారీ ఎత్తున బోనస్ ఇచ్చిన కంపెనీ పేరు జాన్స్ ప్రాపర్టీస్. ఇది అమెరికాకు చెందిన రియల్ ఎస్టేట్ కంపెనీ. తాము ఇలా ఇచ్చిన బోనస్ తో ఉద్యోగస్తుల జీవితాలపై గణనీయమైన ప్రభావం చూపుతుందని..తమ కంపెనీలో పని చేస్తున్న ప్రతి ఉద్యోగి కృషి అంకితభావానికి తాను కృతజ్ఞత తెలుపుతున్నట్లు కంపెనీ ప్రెసిడెంట్ ఎడ్వర్డ్ సెయింట్ జాన్ అన్నారు. కాగా, ఈ బోనస్ ప్రకటించింది 2019లో కాగా ఈ వార్త ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ గా మారింది.

# జనసేన అభ్యర్థి ఆస్తులు రూ.894.92 కోట్లు

## కోవూరు అభ్యర్థి వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి ప్రకటన

**ముందడుగు విజయనగరం:**

ఎన్నికలకు సంబంధించిన నామినేషన్ల ప్రక్రియ కొనసాగుతోంది. అన్ని ప్రధాన పార్టీల అభ్యర్థులు మంచి ముహూర్తాలు చూసుకొని నామినేషన్లు దాఖలు చేస్తున్నారు.వాటిల్లో తమ ఆస్తుల వివరాలను, అప్పుల వివరాలను ప్రకటిస్తున్నారు. కోవూరు టీడీపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి అత్యంత ధనవంతురాలైన అభ్యర్థిగా నిలిచారు. ప్రశాంతిరెడ్డిప్రభాకర్ రెడ్డి ఆస్తుల్లో మొదటి స్థానంలో నిలవగా తాజాగా ఆ స్థానంలో లోకం మాధవి నిలిచారు. విజయనగరం జిల్లా నెల్లిమర్ల నుంచి జనసేన పార్టీ అభ్యర్థిగా బరిలోకి నిలిచారు. వేమిరెడ్డి దంపతులకన్నా ఎక్కువ ఆస్తులను ఆమె చూపించారు. రూ.894.92 కోట్లుగా ప్రకటించారు. రాష్ట్రవ్యాప్తంగా అందరూ ఆమెపైనే దృష్టిసారించారు. ఆమె ఉన్నత విద్యనభ్యసించి విదేశాల్లో ఉద్యోగం చేశారు. భర్త లోకం ప్రసాద్ తో కలిసి మిరాకిల్ సాఫ్ట్‌వేర్ కంపెనీని ఏర్పాటు చేశారు. ఆ కంపెనీ మంచి లాభాల్లో ఉంది. రాష్ట్రవ్యాప్తంగా సంస్థలను విస్తరించారు.




రాష్ట్రంలో ప్రస్తుతం ఆస్తుల విలువలో మాధవి ముందువరుసలో ఉన్నారు.

ముందడుగు
సోమవారం
22-4-2024
హైదరాబాద్



# బట్టర్ మిల్క్, దుస్తులు పంపిణి

**ముందడుగు హైదరాబాద్:**

మండుతున్నవేసవిలో అనేక ఇబ్బందులను ఎదుర్కొంటూ విధులు నిర్వహిస్తున్న ఆర్ టి సి డ్రైవర్లు, కండెక్టర్లు, ,పాదచారులు, వాహనదారులకు స్కై ఫౌండేషన్ ఆధ్వర్యంలో బట్టర్ మిల్క్, బిస్కెట్స్ అందించారు. వారితో పాటు రోడ్ల పక్కన జీవనం సాగిస్తున్న అనాథలు, నిరాశ్రయులకు దుస్తులు, బట్టర్ మిల్క్ , బిస్కెట్ ప్యాకెట్స్ అందించారు. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ డాక్టర్. వై. సంజీవ కుమార్, వైస్ ప్రెసిడెంట్ ఓ.పావని, సభ్యులు శుభం తదితరులు పాల్గొన్నారు.

# సూపర్ ప్రీమియం శ్రేణిని ప్రవేశపెట్టిన ఈఎల్జీ

**ముందడుగు హైదరాబాద్:**




ఈఎల్జీ ఎక్విప్‌మెంట్స్ ప్రపంచంలోని ప్రముఖ ఎయిర్ కంప్రెసర్ తయారీదారులలో ఒకటి, ఇది ఆయిల్‌లూబ్రికేటెడ్ స్క్రూ ఎయిర్ కంప్రెసర్‌ల యొక్క ప్రఖ్యాత ఈజీ సిరీస్ పోర్ట్‌ఫోలియో, ఈజీ ఎస్పీ (సూపర్ ప్రీమియం)ను ప్రవేశపెట్టింది. ఈ కొత్త మెషీన్‌లు కంప్రెస్డ్ ఎయిర్ టెక్నాలజీలో చెప్పుకోదగ్గ పురోగతిని సూచిస్తాయి, 90110కెడబ్ల్యూ కంప్రెసర్ సిరీస్లో తక్కువ జీవితకాల ఖర్చులతో వినియోగదారులకు 15% వరకు గణనీయమైన శక్తి సామర్థ్య లాభాలు, ఉత్తమతరగతి వారంటీ మరియు పనితీరును అందిస్తాయి. మిస్టర్ భవేష్ కరియా (భారతదేశం, దక్షిణాసియా, ఆఫ్రికా మరియు మధ్యప్రాచ్యం) మరియు (సౌత్ ఈస్ట్ ఆసియా) ప్రెసిడెంట్, ఈఎల్జీ ఎక్విప్‌మెంట్స్ లిమిటెడ్ మాట్లాడుతూ "ఈజీ సూపర్ ప్రీమియంతో, కంప్రెస్డ్ ఎయిర్ టెక్నాలజీలో సమర్థత మరియు విశ్వసనీయత కోసం కొత్త ప్రమాణాలను ఏర్పరుచుకుంటూ మెరుగైన పనితీరును అందించాలనే మా మిషన్‌లో మేము ఒక ముఖ్యమైన ముందడుగు వేసాం అన్నారు.

# చర్లపల్లి ప్రాథమిక పాఠశాల వార్షికోత్సవం

**ముందడుగు నడికూడ:**



విద్యా వ్యవస్థను గుప్పిట్లో పెట్టుకుని ఫీజుల మోత మోగిస్తున్న ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా హన్మకొండ జిల్లా నడికుడ మండలం చర్లపల్లి ప్రాథమిక పాఠశాల వార్షికోత్సవం శనివారం రాత్రి ప్రధానోపాధ్యాయ అచ్చ సుదర్శన్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హన్మకొండ జిల్లా అకాడమీ మానిటరింగ్ ఆఫీసర్ శ్రీనివాస్ రెడ్డి, కమ్యూనిటీ మొబిలైజర్ ఆఫీసర్ రాధ గార్లు విచ్చేశారు. ఈ కార్యక్రమానికి అచ్చ సుదర్శన్ సభాధ్యక్షులుగా వహించగా ముఖ్య అతిథులుగా విచ్చేసిన శ్రీనివాస్ రెడ్డి, రాధ, అంగన్వాడి సూపర్వైజర్ రోజా రమణి సరస్వతీమాతకు పూలమాల జ్యోతి ప్రజ్వలన చేశారు. విద్యార్థునీ విద్యార్థులతో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సాంస్కృతిక కార్యక్రమాలు ముఖ్య అతిథులను తల్లిదండ్రులను, గ్రామ ప్రజలను ఆకట్టుకున్నాయి. విద్యార్థిని విద్యార్థులకు డ్యాన్సులు మరియు నాటకీకరణ నేర్పించిన విద్యా వాలంటీర్లు పరిషవేణి జ్యోతి, బాబురావులను ఘనంగా సన్మానించారు.



- ఆవుల కోసం ఆస్ట్రేలియా నుంచి రాక
- 18 జాతుల ఆవులను పోషిస్తున్నారు
- గౌ వ్యాలీ పేరుతో బ్రాండ్ నడిపిస్తున్నారు
- ముందడుగుతో ఉజ్జ్వల్ చెప్పిన ముచ్చట్లు

# 800 గోవులు ఆయన నేస్తాలు

**వ్యవసాయంలో సాయం ఉంది.. నలుగురికి అన్నం పెట్టే అదృష్టం అన్నదాతకే ఉంది. కానీ నేడు రైతు కొడుకు రైతు కావాలంటే పలుమార్లు ఆలోచిస్తున్నాడు.. అందరూ అన్నం పెట్టె వ్యవసాయాన్ని వదిలి ఇతర రంగాల వైపు వెళుతున్నారు. మరి వ్యవసాయం చేసేదెవరు.. నలుగురికి తిండి పెట్టేదెవరు.. అంటే సమాధానం లేని ప్రశ్నలే.. దేశం ఎంత ఎదిగినా, మనిషి ఎన్ని రంగాల్లో దూసుకుపోతూ లక్షలు, కోట్లు సంపాదించినా అతని కడుపుకు కావాల్సింది రైతు పండించిన నాలుగు మెతుకులే.. అందుకే వ్యవసాయాన్ని కాపాడాలి, రైతును కాపాడాలి, స్వచ్ఛమైన పాలు ఇచ్చే గోవును కాపాడాలనే ఆలోచనతో ఆస్ట్రేలియాలో ఉద్యోగాన్ని వదిలి సొంత గ్రామానికి వచ్చి 800 ఆవులకు మంచి నేస్తం అయ్యారు యువరైతు ఉజ్జ్వల్.. అసలు ఉజ్జ్వల్ ఏం చేస్తున్నాడో, అతను ముందడుగుతో ఏం చెప్పాడో ఒకసారి తెలుసుకుందాం...**



**ముందడుగు ప్రత్యేకం:**

అందరిలాగే ఉజ్జ్వల్ బాగా చదువుకున్నాడు.. అందరి యువకులలాగే అతను ఆస్ట్రేలియా వెళ్లాడు. అక్కడొక చిన్న కంపెనీ ఏర్పాటు చేసుకున్నాడు. 11 సంవత్సరాలు ఆస్ట్రేలియాలో పని చేసాడు. అక్కడి పౌరసత్వం కూడా పొందాడు.. మంచి ఆదాయం అయినా అయన మనుసులో ఏదో ఒక వెలితి.. ఎందుకంటే తనకు చిన్నప్పటి నుండి గోవులు, వ్యవసాయం, గ్రామ వాతావరణం అంటే చాలా ఇష్టం. గ్రామాల మీద ఆసక్తితో, గోవులను రక్షించాలనే తాపత్రయంతో ఆస్ట్రేలియాలో అన్ని వదిలేసి తన సొంత దేశం ఇండియా వచ్చేశాడు. 2016 ఉగాది రోజు మూడు గోవులతో ఫార్మ్ ప్రారంభించాడు.. అలా, అలా ఆయన ఇప్పుడు 800 గోవులకు ఒక మంచి స్నేహితుడు అయ్యాడు.

## 18 రకాల ఆవు జాతులు

ఉజ్జ్వల్ దగ్గర ఇప్పుడు దేశంలోని వివిధ రాష్ట్రాలకు చెందిన 18జాతుల గోవు జాతులు ఉన్నాయి. అందులో గిర్ గుజరాత్, ఒంగోలు, పుంగనూర్, దేవని, డాంగి, వేచూర్, మల్నాడు గిద్ద, మోటు, సాహివాల్, సింధు, పంజాబ్, పాకిస్తాన్, చోలిస్తాని, రాజస్థాన్, పాకిస్తాన్, రాతి రాజస్థాన్, హర్యానివి, కాంక్రెజ్ రాజస్థాన్, కచ్ గుజరాత్, నగోరి యూపీ, కృష్ణావాలి మధ్యప్రదేశ్, తార్ పార్కర్ రాజస్థాన్, రెడ్ సింధీ, హర్యానా, కపిల్ గోవు, పొడ తూర్పుతో పాటు వివిధ రకాలకు చెందిన 18 ఆవు జాతులు ఉన్నాయి. మొత్తం ఉజ్జ్వల్ గౌ ఫార్మ్‌లో 800 వందల ఆవులు ఉన్నాయి.

## యువ రైతులకు సపోర్ట్ చెయ్యండి

పీజీ చదివిన ఉజ్జ్వల్ ఆస్ట్రేలియాలో సొంత కంపెనీ, మంచి జీవితం వదులుకొని వ్యవసాయంపై ఆసక్తితో ఇండియాకు వచ్చాడు. వ్యవసాయాన్ని వదిలి అందరూ ఇతర రంగాలవైపు వెళ్తే మరి మనం ఏం తినాలి. అందుకే



ప్రతి కుటుంబంలో ఎవరో ఒకరు, వ్యవసాయం వైపు లేదా ఫార్మింగ్ వైపు రావాలి. వచ్చే తరంలో డాక్టర్, లాయర్, ఇంజనీర్ అందరూ ఉన్నారు. కానీ వచ్చే తరానికి రైతు అనేవాడు లేడు. తినే వాళ్లు పెరుగుతున్నారు. పండించే వాళ్లు తగ్గిపోతున్నారు. పండించే వాళ్లు తగ్గిపోయినప్పుడు మనం తినే ప్రతి ఆహార పదార్థంలో కల్తీ అనేది పెరుగుతుంది. అందరూ ఆలోచించాలి, వ్యవసాయాన్ని కాపాడాలి అంటున్నాడు ఉజ్జ్వల్.

## నా గౌ ఫార్మ్ ఎవరైనా రావొచ్చు

వ్యవసాయం లేదా గౌ ఫార్మ్ కొత్తగా ప్రారంభించాలనుకునే యువకులు, మహిళలు ఎవరైనా తమ గౌ ఫార్మ్ రావచ్చు. తాను ఎలా చేస్తున్నానో వివరిస్తాను. మీరు కూడా మీ గ్రామంలో, మీ ప్రాంతంలో ప్రారంభించవచ్చు అంటున్నారు యువ రైతు ఉజ్జ్వల్. మెదక్ జిల్లా తుఫ్రాన్ గుండెరెడ్డి పల్లి గ్రామంలో ప్రకృతి వ్యవసాయంతో పాటు వందలాది వివిధ జాతుల గోవులకు ఒక మంచి నేస్తం అయ్యారు. గొప్ప, గొప్ప చదువులు చదువుకొని ఎక్కడో బతకడం కంటే, మనసుకు నచ్చిన పని చేసుకుంటూ మరి కొందరికి స్ఫూర్తిగా నిలవడంలో ఉన్న ఆనందం మరెక్కడ లేదు అంటున్నారు ఉజ్జ్వల్. నిజంగా ఉజ్జ్వల్ ఒక తరానికే కాదు రాబోయే తరాలకు ఒక స్ఫూర్తి.. ఉజ్జ్వల్ చేస్తున్న పనులకు ముందడుగు నుండి హ్యాట్సాఫ్...

## 30 రకాల స్వీట్స్ తయారు

ఒకప్పుడు మన భారతదేశంలో 100 జాతుల ఆవులు ఉండేది. కొన్ని కారణాలవల్ల ఇప్పుడు 30 రకాల ఆవు జాతులు మాత్రమే ఉన్నాయి. దేశంలో ప్రతి ఒక్కరు దేశీయ గోవులను కాపాడే బాధ్యత తీసుకోవాలి. ఉజ్జ్వల్ దగ్గర 800 గోవులు ఉన్నాయి, ప్రతి రోజు 1000 లీటర్ల పాలు ఇస్తాయి. పాల ఉత్పత్తులు, వ్యవసాయ ఉత్పత్తులు తన సొంత బ్రాండ్ గౌ వ్యాలీ పేరుతో నడిపిస్తున్నారు. పాల ఉత్పత్తులలో ప్రధానంగా నెయ్యి, పెరుగు కాకుండా ఆరోగ్యకరమైన 30 రకాల స్వీట్స్ చేస్తున్నామని ఉజ్జ్వల్ అంటున్నాడు..